సముద్రంలో మరణించిన యువకులకు ఘన నివాళులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు ముంజులూరి దుర్గాప్రసాద్ బంధువులు పిల్లి అభిలాష్, గంపల తరీష్ ఇటీవల సముద్రంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పాత హరిజనవాడలో జరిగిన కార్యక్రమంలో మృతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిద సురేష్, కశింకోట సత్తిబాబు, దొంగల శ్రీను, బంగారి లక్ష్మణ్, మల్లవరపు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా యువతి మృతి

గుడివాడ రొయ్యల కంపెనీలో ఘటన
సమగ్ర విచారణ చేయాలని పలువురు డిమాండ్

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని గుడివాడ గ్రామ సమీపంలో ఉన్న సాయి మెరైన్ రొయ్యల పరిశ్రమలో అనుమానాస్పదంగా యువతి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికంగా అందిన వివరాలు ప్రకారం స్థానిక రొయ్యల పరిశ్రమంలో ఒరిస్సా రాష్ట్రం కొరాపుట్ ప్రాంతానికి చెందిన హులకా అనీత (19) ఆమె గత నెల రోజులుగా విధులు నిర్వహిస్తుంది. పరిశ్రమ ఆవరణలో ఉన్న క్వార్టర్స్‌లో ఉండే ఈ యువతి అపస్మారక స్థితిలో ఉండడంతో బుధవారం రాత్రి 8 గంటల సమయంలో కంపెనీ యాజమాన్యంకి చెందిన సిబ్బంది నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని భద్రపరచగా గురువారం ఉదయం స్థానిక వైద్యుల అనుమానంతో విశాఖపట్నం కెజిహెచ్‌కు ఫోరెన్సిక్ నిపుణులు పర్యవేక్షణ పోస్టుమార్టం నిమిత్తం మృతదేహంను తరలించారు. ఈ మృతిపై అనుమానాలు ఉన్నాయని సమగ్ర విచారణ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఈ సంఘటనపై స్థానిక పోలీసులు రెవెన్యూ అధికారులు విచారణ ప్రారంభించారు. తహశీల్దార్ జె.రమేష్ బాబు ఆదేశాలతో పరిశ్రమ వద్దకు రెవెన్యూ ఇనస్పెక్టర్ మణికంఠ వెళ్లి పరిశ్రమ మేనేజర్ నుంచి వివరాలు అడిగి నమోదు చేసుకొని ఆమె ఉండే ప్రదేశాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగిందని దీనిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని స్థానిక ఎస్సై ఏ.విభూషణ్‌రావు తెలిపారు.

జూన్ 2న ఆపరేషన్ కగార్‌పై జిల్లా సదస్సు

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు

విశాలాంధ్ర - ఎలమంచిలి: సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ అనే అంశంపై జూన్ 2న అనకాపల్లి రోటరీ హాల్లో సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు తెలిపారు. గురువారం ఎలమంచిలి ప్రాంతంలో సదస్సు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తలపెట్టిన ఆపరేషన్ కగార్ దండకారణ్యంలో నెత్తుటి ఏర్లు పారిస్తోందన్నారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో చేపట్టిన ఈ ఆపరేషన్ కగార్ వెనుక అటవీ సంపదలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అన్నారు. గతంలో 2005లో సల్వాజుడుం, 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో నరమేధం సృష్టించారని దానికి కొనసాగింపుగా ఆపరేషన్ కగార్ ఏర్పాటు చేశారన్నారు. ఆంధ్ర రాష్ట్రంతోపాటు ఐదు రాష్ట్రాల్లో విస్తరించిన దండకారణ్యంలో 28 రకాల విలువైన ఖనిజాలు విస్తరించి ఉన్నాయని ఈ సంపదలను దోచుకోవటానికి కార్పొరేట్ శక్తులు ఎన్నో ఏళ్లుగా ప్రయత్నిస్తూ ఉన్నాయన్నారు. కేవలం వారి కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ చేపట్టి మావోయిస్టుల ఏరివేత చేపట్టారన్న వాదన బలంగా ఉందన్నారు. వీటన్నింటిపై పలువురు మేధావులతో ఏర్పాటు చేస్తున్న సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్యాసిరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు వియ్యపు రాజు, బి.బాబ్జి, నియోజవర్గ నాయకులు సంతోష్ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కొత్తమ్మతల్లి జాతర

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని వెంకటాపురం గ్రామంలో కొత్తమ్మ తల్లి జాతర వైభవంగా జరిగింది. గురువారం ఉదయం నుంచి భక్తులు అమ్మవారి ఆలయానికి వచ్చి దర్శించుకుని మొక్కులను తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు స్థానికుల సహకారంతో ప్రసాదాలు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. భారీ విద్యుత్ అలంకరణతో పాటు బాణాసంచా ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భారీ అన్న సమారాధనకు భక్తులు వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారిని సర్పంచ్ కొప్పిశెట్టి సత్యం, మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, గ్రామ పెద్దలు మరిశా త్రిమూర్తులు, ముప్పిన శ్రీను తదితరులు దర్శించుకున్నారు.

1 నుంచి రేషన్ షాప్‌ల వద్దే సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: జూన్ 1 నుంచి రేషన్ షాపుల వద్దే సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ ఎం.లక్ష్మి అన్నారు. మండలంలోని రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే సరుకులు పంపిణీ జరుగుతుంది అని ప్రతి రేషన్ షాప్ వద్ద డీలర్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఎస్‌డిటి ఈశ్వరరావు, డిటి మురళి పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి కోరిబిల్లి

విశాలాంధ్ర - అనకాపల్లి: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ పట్టించుకోవడం లేదని ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి కోరిబిల్లి శంకరరావు విమర్శించారు. గురువారం సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ. ఖరీఫ్ సీజన్ వచ్చినప్పటికీ విత్తనాలు అందుబాటులో లేవన్నారు. రైతు భరోసా కేంద్రాలు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నాయన్నారు. పంట కాలువలకు మరమ్మత్తులు చేపట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం కారణంగా కాలువ తలుపులు పనిచేయడం లేదన్నారు. శారదా నది పై పడిన గండ్లు నేటికి పూడ్చ లేదన్నారు. ఇంత దారుణంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి తమది రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే హక్కు కూటమి సర్కార్‌కి లేదన్నారు.

దళితుల ఇళ్ల వైపు మురుగు కాలువ మళ్లింపు

విశాలాంధ్ర - కే.కోటపాడు: గ్రామంలో మొదటి నుండి ఉన్న డ్రైనేజీ కాలువను మూసివేసి అమాయక దళితులమైన తమ ఇళ్లకు ఆనుకొని కొత్తగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టడంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సూరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వట్నాల మురళి, కనితి గణేష్, కనితి లక్ష్మి, గండి కృష్ణవేణి, ఎల్లపు రాములమ్మ, ఈశ్వరరావు తదితరులు తెలిపారు. తమ గ్రామంలో కొందరు వైసీపీ కార్యకర్తల ఇళ్ల వైపు ఉన్న మురుగు కాలువను మూసివేసి కొత్తగా మా ఇళ్ల వైపు నిర్మిస్తున్నారని దానివలన మాకు ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పనులు ఆపడం లేదన్నారు. వైసీపీ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఈర్లే గంగు నాయుడు ప్రసాద్‌తో కుమ్మక్కై కాంట్రాక్టర్ సూరెడ్డి ఎరికినాయుడు దౌర్జన్యంగా కాలువ నిర్మిస్తూ ఉండటంపై హుటాహుటిన కే.కోటపాడు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తమ ఇళ్ళ వైపు నిర్మిస్తున్న కాలువ వలన వర్షాకాలంలో మా ఇళ్లలోకి మురుగునీరు చేరిపోతుందన్నారు. ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునే ఎప్పటి నుండో రివాజి ప్రకారం ఉన్న కాలువను పునర్ నిర్మించాలని కోరుతున్నామని అన్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సునీత మాట్లాడుతూ పాతకాలువ నిర్మించేందుకు ఎక్కువ వ్యయం అవుతుందన్నారు. కొత్తగా నిర్మిస్తున్న కాలువ వలన ఎవరికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు.

కనకదుర్గమ్మను దర్శించుకున్న భీమరశెట్టి

విశాలాంధ్ర - మునగపాక: విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్లు భీమరశెట్టి శ్రీనివాసరావు, ఆళ్ల మంగరాజు, బొడ్డేడ శ్రీనివాసరావు గురువారం అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు భీమరశెట్టి శ్రీనివాసరావును ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - మునగపాక: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా సర్కార్ నిబంధనలు పాటించాలని ఏఎస్ఐలు సిహెచ్.త్రినాధరావు, ఎల్.రామకృష్ణ అన్నారు. మునగపాక మెయిన్ రోడ్డులో గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఏఎస్సైలు తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఎటువంటి రికార్డులు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సబ్సిడీపై పశువుల దాణా

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని జి.కొత్తపల్లి గ్రామంలో గ్రామ సేవకేంద్రంలో సర్పంచ్ కొల్లి సూర్యనారాయణ, ఎంపీటీసీ కొల్లి నారాయణమూర్తి చేతుల మీదుగా గురువారం రైతులకు యాభై శాతం రాయితీపై పశువులదాణా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెదగొగడ పశువైద్యాధికారిణి రాఘవమ్మ మాట్లాడుతూ మండలానికి 231 బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాని కోరారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ఏ అర్జున్ రైతులు పాల్గొన్నారు.

శ్రీ ప్రకాష్ స్పేసెస్ డిగ్రీ కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేటలో శ్రీ ప్రకాష్ అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుండి స్వయం ప్రతిపత్తి హోదా పొందినట్లు కళాశాల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలిపారు. ఈ హోదా 2025-2026 విద్యా సంవత్సరం నుంచి 2034-2035 విద్యా సంవత్సరం వరకు, దశాబ్ద కాలానికి వర్తించనుంది. ఈ హెూదాతో కళాశాలకు సొంతంగా కోర్సులు రూపొందించుకునే, సిలబస్‌ను అభివృద్ధి చేసే, పరీక్షలు నిర్వహించే, ఫలితాలు ప్రకటించే అవకాశం కలుగుతుంది. స్వయం ఉపాధి - స్వావలంబన అనే ధ్యేయంతో పనిచేస్తున్న ఈ విద్యాసంస్థకు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించడం వల్ల గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యా ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు మరింతగా అందుబాటులోకి వస్తాయని విజయ్ ప్రకాష్ తెలిపారు. స్వయం ప్రతిపత్తి ద్వారా విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపర్చే దిశగా కట్టుబడి ఉన్నట్లు శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ కె.నరేంద్ర బాబు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సిహెచ్.వి.కె.నరసింహారావు తెలియజేసారు.

వైసీపీ సీనియర్ నేతను పరామర్శించిన అదీప్ రాజ్

విశాలాంధ్ర - సబ్బవరం: సబ్బవరం ఎంపీపీ బోకం సూర్యకుమారి భర్త, సీనియర్ నాయకులు బోకం రామునాయుడును మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ అన్నంరెడ్డి అదీప్ రాజ్ గురువారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా రామునాయుడు షుగర్ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పార్టీ సీనియర్ నాయకులతో గుల్లేపల్లి లోని వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం సీనియర్ నాయకులు గండి రవి కుమార్, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, మాజీ జెడ్పీటీసీ కోటన రాము, పాలిశెట్టి సురేష్ తదితరులు ఉన్నారు.

రైతాగానికి మొండి చేయి చూపుతున్న ప్రభుత్వాలు

ఏ.పి.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి

విశాలాంధ్ర - చోడవరం: రైతును రాజు చేస్తామంటూ నమ్మ బలికి అందలమెక్కిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి చెయ్యి చూపుతూ రైతాంగాన్ని నట్టేట ముంచు తున్నారని ఏ.పి. రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్య దర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపిస్తున్నారు. ఈ సంధ ర్భంగా గురువారం మీడి యాతో రైతు సంఘం నాయకుడు రెడ్డిపల్లి మాట్లా డుతూ ఏ.పి.లో అధికారం లో ఉన్న కుటమి ప్రభుత్వం సహకార షుగర్ ఫ్యాక్టరీలని పూర్తిగా నాశనం చేసి, కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పాలనే ఆశయంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార చెరకు కర్మాగారాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు అన్నదాతలకు ఆశ చూపి, మద్దతు ధర, రాయితీలు ఇస్తామని తీరా అందలమెక్కాక, మాయ మాటలతో కాలం వెళ్లదీస్తూ రైతులకు మొండి చెయ్యి చూపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు పేర్లు మార్చి అన్నదాతలను ఊరిస్తూ మొ0డి చేయి చూపిస్తున్నారన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నప్పటికీ, నేటికీ అన్నదాత పట్ల ఎటువంటి సంక్షేమ శ్రద్ధ తీసుకోపోవడం అన్యాయమన్నారు. నాణ్యమైన, నమ్మకమైన విత్తనాలు, పురుగు మందులు ప్రభుత్వమే సబ్సిడీ ధరలపై రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక, కర్షకుల పట్ల అధికార ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేఖ విధానాలు తిప్పి కొట్టేందుకు ఉద్యమిస్తామని మీడియాకు తెలియజేశారు.

పాయకరావుపేట చేరుకున్న రథయాత్ర

విశాలాంధ్ర - పాయకరావుపేట: గత నెలలో పుట్టపర్తిలో బయలుదేరిన శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర గత మూడు రోజులుగా జిల్లాలో తిరుగుతూ పాయకరావుపేట చేరుకుంది. ఈ సందర్భంగా పాయకరావుపేట శ్రీ సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో పాయకరావుపేట పట్టణంలో జాతీయ రహదారిపై జంక్షన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు స్వామి వారి వేదం, భజన, కోలాటాలతో రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి అప్పలనాయుడు, భజన మండలి కన్వీనర్ వి. రమేష్ బాబు, అనకాపల్లి, రుక్మిణిపురం, నక్కపల్లి, వేంపాడు తదితర గ్రామాలకు సుమారు 150 మంది భక్తులు పాల్గొన్నారు.

సినిమా థియేటర్ తనిఖీ

విశాలాంధ్ర - పరవాడ: ప్రభుత్వ ఆదేశాల మేరకు పరవాడలోని శ్రీ సీతారామయ్య సినిమా థియేటర్‌ను తహశీల్దార్ అంబేద్కర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న తనిఖీల్లో భాగంగా ఈ సినిమా థియేటర్‌ను తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. టాయిలెట్లు, ఫైర్ సేఫ్టీ సౌకర్యాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రధానంగా క్యాంటీన్లో ధరలను అడిగి తెలుసుకున్నారు. ధరల పట్టికను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. నిబంధనల మేరకు థియేటర్లలో సౌకర్యాలు ఉన్నదీ? లేనిదీ? చూశామన్నారు. తమ పరిశీలనలో గుర్తించిన అంశాల ఆధారంగా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. ఎమ్మార్పీకి మించి తినుబండారాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేష్, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వోలు భుజంగరావు, సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

750 కేజీల గంజాయి స్వాధీనం

9 మంది నిందితుల అరెస్టు: ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలోని రోలుగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం కొంతమంది వ్యక్తులు గంజాయిని వాహనంలో తీసుకొచ్చి, కొంతలం, అడ్డసరం గ్రామాల మధ్య ఉన్న ఆయిల్ పామ్ తోటలో నిల్వ చేస్తున్నారనే సమాచారం అందిన వెంటనే, రోలుగుంట, కొత్తకోట ఎస్సైలు వారి సిబ్బందితో దాడి చేసి, గంజాయిని అన్‌లోడ్ చేస్తున్న హ్యుండాయ్ వెన్యూ వాహనాన్ని కనుగొన్నారు. వెంటనే పోలీస్ సిబ్బంది వాహనాన్ని అక్కడ ఉన్న వ్యక్తులను చుట్టుముట్టి, 9 మందిని పట్టుకున్నారు, వీరితో పాటు ఉన్న మరో ఇద్దరు అక్కడి నుండి తప్పించుకున్నారు. పట్టుబడిన వారిని ప్రశ్నించగా, వియ్యపు గోవింద (రోలుగుంట మండలం) బంగారు అప్పల నాయుడు (మాకవరపాలెం మండలం) అనే ఇద్దరు వ్యక్తులు, ఒడిశా రాష్ట్రంలోని కలిమేల, మల్కనగిరి నుండి పాపులు వెంకటేష్ అనే వ్యక్తి నుండి 750 కిలోల గంజాయిని కొనుగోలు చేసినట్లు తెలిసింది. సుమారు 4 రోజుల క్రితం, మొదట 600 కిలోల గంజాయిని తీసుకొచ్చి ఆయిల్ పామ్ తోటలో దాచిన స్థలంలో నిల్వ చేశారు. ఈ రోజు తెల్లవారుజామున మరో 150 కిలోల గంజాయిని హ్యుండాయ్ వెన్యూ కారులో తీసుకొచ్చి, దాచిన స్థలంలో నిల్వ చేయడానికి ప్రయత్నిస్తుండగా, భవిష్యత్తులో మంచి కొనుగోలుదారుని కనుగొని విక్రయించే ప్రక్రియలో వారు పట్టుబడ్డారు. అలాగే, తమరన వెంకట శ్రీనివాస రాజా, కడిమి రాకేష్, బొడ్డు నానాజీ (రోలుగుంట మండలం) అనే మరో ముగ్గురు వ్యక్తులు, వియ్యపు గోవింద బంగారు అప్పల నాయుడుకు గంజాయి సేకరణ, నిల్వ గంజాయి స్వీకరణ సమయంలో పైలటింగ్‌లో సహాయం చేశారు. మరో ఇద్దరు వ్యక్తులు, మారిగెల లక్ష్మణ్ రెడ్డి , మడుల శివ కుమార్ (ఎఎస్ఆర్ జిల్లా) హ్యుండాయ్ కారును ఏర్పాటు చేసి, సీలేరు, మరేడిమిల్లి - తుని ద్వారా రోలుగుంటకు గంజాయిని రవాణా చేయడంలో సహాయం చేశారు. గతంలో వియ్యపు గోవింద 4 గంజాయి కేసుల్లో, నల్లబిల్లి అంజి బాబు 2 గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్నారు. తప్పించుకున్న నిందితులు, ఫార్వర్డ్ బ్యాక్ వర్డ్ లింకుల కోసం ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతుందన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఈ సందర్భంగా పోలీసు బృందాన్ని అభినందించి ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులను అందజేశారు. ఇటీవలి కాలంలో ఇది అత్యధిక స్వాధీనలలో ఒకటిగా ఉందని పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు, రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణారావు, కొత్తకోట ఎస్సై ఎం.శ్రీనివాసరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశానంలో ఆక్రమణల తొలగింపు

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయితీ, పెదనాయుడుపాలెం గ్రామంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చొరవతో శ్మశానంలో ఆక్రమణలను తొలగించినట్లు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గండి దుర్గా ప్రసాద్ తెలిపారు. పెదనాయుడుపాలెం గ్రామంలో సర్వే నెంబర్ 190 లో గల స్మశానం సుమరు 27 సెంట్లు భూమిలో కొంత మేరకు అక్రమణలకు గురికావడంతో స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లడంతో అయన వెంటనే స్పందించి మండల రెవెన్యూ

అధికారితో మాట్లాడి గ్రామస్థుల సహకారంతో సర్వే చేసి హద్దులు నిర్ణయించడంతో అక్రమణలకు తొలగించినట్లు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గండి దుర్గా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామస్తుల సహాయంతో అక్రమణలలో చెట్లను తొలగించి చదును చేయడము జరిగిందన్నారు. త్వరలోనే స్మశానం నిర్మాణానికి నిధులు మంజూరు కి ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు అయన తెలిపారు. అలాగే గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో కూటమి నాయకులు ముర్రి లక్ష్మణ్‌రావు, గండి కనకరాజు, బందారు శ్రీను ,రెడ్డి నాయుడు, సింగంపల్లి వంశీ, సిరపరపు రామకృష్ణ, గండి దేముడు తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో కోదండరామ స్వామి ఆలయం పునః నిర్మాణం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పెదరామభద్రపురం గ్రామంలో దేవాదాయశాఖ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో కోదండ రామస్వామి ఆలయాన్ని పునః నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. స్వస్తి వాచకం, పుణ్యాహవాచకం, ప్రతిష్టాయజ్ఞం, సంకల్పం, దీక్షదారణం, దీక్ష సూక్త దాయనం, దిగ్దేవత ప్రార్ధన, ఆధ్యాత్మిక ప్రవచనములు, చతుర్వేద ధ్యాయనం, శిలా ధారణ, సంగ్రహణ ప్రధాన హెూమాదులు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం రోజున నూతనంగా నిర్మించిన ఆలయంలో శిలా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవ కమిటీ చైర్మన్ తాడి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు కలిగట్ల శ్రీనివాసరావు, సింగంశెట్టి నాగేశ్వరరావు, నారపురెడ్డి కొండబాబు, మంచిగంటి రాజు, తాడి సూర్యమూర్తి, తాడి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అనకాపల్లి
పేజీ: 2
శుక్రవారం 30, మే 2025

యోగాతో క్రీడాకారులకు ఏకాగ్రత, చురుకుతనం

విశాలాంధ్ర - అనకాపల్లి: యోగాంధ్ర 2025లో భాగంగా గురువారం ఉదయం జిల్లాలో అచ్యుతాపురం, ఎలమంచిలి, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట, చోడవరం, సబ్బవరం, అనకాపల్లి , పరవాడ మండలాల్లో ని వేసవి క్రీడా శిబిరలలో, అంతర్జాతీయ యోగ దినోత్సవం లో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం 15 నిముషాలు పాటు జిల్లా క్రీడాల శాఖ ఆధ్వర్యంలో 50 వేసవి క్రీడా శిబిరలలో యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యోగ చేయటం వలన క్రీడా కారులకు ప్రశాంతత, ఏకాగ్రత, చురుకుతనం మంచి ఆలోచనలు కలుగుతాయి. కార్యక్రమంలో జిల్లా క్రీడాల శాఖ అధికారి ఎల్. వి .రమణ, తైక్వాండో కోచ్ రమేష్ సంయుక్తంగా చిన్నారులకు వారి తల్లిదండ్రులకు యోగాసనాలు, ప్రాణాయామాలలో శిక్షణ ఇచ్చారు.

అనకాపల్లి పట్టణంలో.....

యోగా వల్ల ఆరోగ్యం బాగుంటుందని ప్రతి ఒక్కరూ విధిగా రోజు యోగ సాధన చేసినట్లయితే మనుషులు రోగాలు బారిన పడకుండా ప్రశాంతంగా జీవిస్తారని జిల్లా వ్యవసాయ అధికారి బి మోహన్ రావు అన్నారు. యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా గురువారం అనకాపల్లి పట్టణం రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో

జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటలకు జిల్లా వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులతో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగ గురువు దొర నాయుడు ఈ కార్యక్రమాన్ని నడిపిస్తూ యోగాలోని ఆసనాలు బ్రీతింగ్ టెక్నిక్స్ అన్నీ కూడా చేసి చూపించి అందరితో చేయించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యం బాగుంటుందని ప్రతి ఒక్కరూ రోజు విధిగా యోగ సాధన చేసినట్లయితే మనుషులు రోగాలు బారిన పడకుండా ప్రశాంతంగా జీవిస్తారని అన్నారు.

జిల్లా ఆయుష్మాన్ అధికారిని డాక్టర్ కె. లావణ్య మాట్లాడుతూ. ప్రతిరోజు యోగా చేసిన ట్లయితే అందరూ ఆరోగ్యంగా జీవిస్తారని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతారన్నారు. రాబోయే జూన్ 21 వ తారీఖున విశాఖపట్నంలో జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంకి అందరూ సమాయత్తం కావాలని ప్రతి ఒక్కరితో యోగా యాప్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించడం జరిగింది,

అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి బి మోహన్ రావు ఆధ్వర్యంలో యోగ పై అవగాహన ర్యాలీని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం నుండి నూకాలమ్మ తల్లి ముఖాద్వారం వరకు నిర్వహించి యోగాంధ్ర పై ప్రజలను చైతన్య పరచడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రామారావు, జిల్లా రిసోర్స్ కేంద్రం అధికారులు శ్రీధర్ సుబ్రహ్మణ్యం మురళి, సహాయ వ్యవసాయ సంచాలకులు రవీంద్ర, సబ్ డివిజన్ స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహాయకులు మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సబ్బవరం -1 సెక్షన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర -సబ్బవరం: మండలంలో సబ్బవరం-01 సెక్షన్ పరిధిలోని 33/11%ఖం% సబ్బవరం- 1 సెక్షన్ పరిధిలో 11%ఖం% సబ్బవరం టౌన్ వన్ టౌన్ టు పీడర్స్ పిఎమ్ఐ కారణంగా 11కేవీ సబ్బవరం టౌన్ 1, 2 ఫీడర్ ఎల్ సి ఇవ్వడం జరగుతుంది. కావున ఈనెల 30వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ఫీడర్ పరిధిలోని సబ్బవరం, పెదనాయుడుపాలెం, గొల్లలపాలెం, ఆదిరెడ్డిపాలెం చిన్నయ్యపాలెం మరియు గొర్లివానిపాలెం గ్రామాలు పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

ఘనంగా అన్నవరం దుర్గమ్మ తల్లి పండుగ

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం అన్నవరం (వెంకయ్య గారి పేట) గ్రామంలో గురువారం దుర్గమ్మ తల్లి పండగను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచి అమ్మవారికి శ్రీ సూక్త పూర్వకంగా పసుపు, కుంకుమ, పంచామృత అభిషేకములు, నూతన వస్త్రాలను ముత్తైదువులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు సమర్పించారు. పండుగ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక బస్తా పట్టుకుని పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎం శివతేజ రూ 5,000 లు, 2 వ స్థానంలో జి.హరీష్ రూ. 3,000లు, 3 వ స్థానంలో ఎం.శ్రీరామ్, రూ 2,000లు, 4వ స్థానంలో ఎన్.రమేష్, రూ. 1,000లు సాధించారు. రెండు కిలో మీటర్లు పరుగు పందెం లో 1 వ స్థానంలో వి. రాము నాయుడు, రూ. 5,000లు, 2వ స్థానంలో జి.జగదీష్, రూ.3,000లు, 3 వ స్థానంలో బి.రమేష్, రూ. 2,000లు, 4వ స్థానంలో పి.వేణు రూ. 1,000లు సాధించారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖుల్లో చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, తదితర ప్రముఖులు ఉన్నారు.

ఘనంగా శ్రీ బంగారమ్మ తల్లి పండగ అనుపు

విశాలాంధ్ర -సబ్బవరం: మండల కేంద్రంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ, గొర్లివానిపాలెం గ్రామ ప్రజలు ఆరాధ్యదైవమైన శ్రీ బంగారమ్మ, కుంచాలమ్మ తల్లి అమ్మవారి పండగ అణువు మహోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 5 గంటల నుండి అమ్మవారికి ధూప, దీప,నైవేద్యంతో,ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని పసుపు, కుంకుమ, చీరలు తమ తమ మొక్కులు చెల్లించుకోవడానికి బారులు తీశారు. అమ్మవారి గుడిని పూలదండలతో, విద్యుత్ దీపాలకారులతో ప్రత్యేక అలంకరణ చేశారు. సాయంత్రం నిర్వహించిన అమ్మవారు వేషాలు, కోలాటాలు,పలు సంస్కృత కార్యక్రమములు చూపరులను బాగా ఆకట్టుకున్నాయి. రాత్రి 7 గంటల నుండి పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్లి చైతన్య, గ్రామ పెద్దలు గండి దేముడుబాబు, బాదిరెడ్డి లక్ష్మణ,గొర్లీ రామనబాబు,త్రిమూర్తులు, విష్ణు, సత్యనారాయణ, కోటన బుజ్జి, ప్రసాద్, ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

8 మంది దోపిడీ దొంగల అరెస్ట్..

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణ పరిధిలోని మెయిన్ రోడ్ లో ఈనెల 23న తెల్లవారితే 24 వేకువజామున జరిగిన దోపిడికి సంబంధించిన దొంగలు ముఠాను సేధించి 8 మంది ముఠా సభ్యులను అరెస్టు చేశామని చీపురుపల్లి డి.ఎస్.పి ఎస్ రాఘవులు బుధవారం నాడు విలేకరులకు వివరించారు . స్థానిక చీపురుపల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో నేరస్తులను హాజరు పరుస్తూ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో త్వరితగతిన దోపిడీకి పాల్పడినవారిని ఛేదించి పట్టుకోవడం జరిగింది అన్నారు. ఈ సంఘటనకు సంబంధించి చీపురుపల్లి మండలం గచ్చలవలస గ్రామానికి చెందిన మన్నేల సూర్యారావు అనే వ్యక్తి ప్రధాన పాత్రధారుడిగా వ్యవహరిస్తూ దోపిడీ ఘటనకు పాల్పద్దారని ఆయన అన్నారు. సూర్యారావు అనే వ్యక్తి భూ వ్యాపారాలు కాయిన్ బిజినెస్ లు జరుపుతూ అక్రమ సంపాదనకు అలవాటు పడి ఈ నేరానికి వ్యూహరచన జరిపినట్లు పథకం వేసారన్నారు. సూర్యరావు తన స్నేహితుడైన నక్క అప్పలరాజు ద్వారా పది సంవత్సరాల క్రితం చీపురుపల్లిలోని వారణాసి సురేష్ ఇంట్లో దాదాపు 300 కోట్ల రూపాయల నగదు, 300 కేజీల బంగారం ఉన్నాయన సమాచారాన్ని తెలుసుకున్నాడు అన్నారు. ఈ మేరకు పార్వతీపురం జిల్లా ఎండబద్ర గ్రామానికి చెందిన ఆశీస్సులు జగమును రాయగడలోని ఓ కార్యక్రమంలో సూర్యరావు కలుసుకున్నాడు. చీపురుపల్లి లోని వారణాసి సురేష్ ఇంట్లో డబ్బులు ఉన్న విషయాన్ని సూర్యారావు జగన్కు చెప్పి దొంగతనం చేయడానికి ఎవరైనా వ్యక్తులను చూడాలని పురమాయించినట్లు డిఎస్పి వివరించారు. జగము ఐఎస్ జగన్ వాళ్ళ అత్తగారి గ్రామానికి చెందిన జ్యోతి అలియాస్ సావిత్రి విజయనగరం వాస్తవిరాల వద్ద సమావేశమై చీపురుపల్లిలోని వారణాసి సురేష్ ఇంటిలో డబ్బులు బంగారు ఉన్న విషయాన్ని చెప్పి దొంగతనం చేయడానికి నిర్ధారించుకున్నారు. ఈ క్రమంలో సదరు ఇంటికి సంబంధించిన ఫోటోలు వీడియోలను సూర్యరావు విజయనగరం జ్యోతి కి వాట్సాప్ ద్వారా పంపించారు. అప్పటికే జ్యోతికి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పరిచయం ఉన్న దేవరపల్లి మండలం సంగాయగూడెం కు చెందిన వెంకటేశ్వరరావుకు చీపురుపల్లిలోని సురేష్ ఇంట్లో డబ్బులు బంగారం ఉన్న విషయం చెప్పి ఆ ఇంటి తాలూకా ఫోటోలు వీడియోలు వాట్సాప్ ద్వారా పంపించడం జరిగిందన్నారు. వెంకటేష్ ఆమె చెప్పింది నమ్మి దొంగతనం చేయాలని నిర్ధారించుకుని సదరు డబ్బులు బంగారం ఉన్న విషయం అంతకుముందే రైస్ పుల్లింగ్ రాగి కాయిన్స్ వంటి విషయాల్లో పరిచయం ఉన్న పెద్ద తుమ్మిడి గ్రామం బంటుపల్లి మండలం కృష్ణా జిల్లాకు చెందిన నాగరాజ్ చెప్పి అతనికి వాట్సాప్ ద్వారా ఇంటి వీడియోలను ఫోటోలను వాట్సాప్ ద్వారా పంపించడం జరిగింది అన్నారు. నాగరాజు ఇదే విషయమై బాపట్ల జిల్లాకు చెందిన నాజుల బాబు ఐఏఎస్ వజ్రాల బాబు ఈ సమాచారం అందజేసి దొంగతనం చేయాలని నిర్ధారించుకున్నారు. ఇందుకుగాను ఖర్చులు నిమిత్తం 3000 రూపాయలు ఫోన్ పే చేసిన అనంతరం నాజుల బాబుకు ఇదివరకు ఏలూరులో దొంగతనం చేసినప్పుడు పరిచయమైన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం ఆకివీడు గ్రామానికి చెందిన వంగర శ్రీనివాసరావు ఉరవ కైకలూరు శ్రీను కి సమాచారం అందజేసి దొంగతనం చేయడానికి ఒప్పించారు. కైకలూరు శ్రీను తన వెంట కిషోర్ అనే వ్యక్తిని తీసుకువస్తానని చెప్పగా వజ్రాల బాబు సరే అనడంతో దెందులూరు మండలం మందూరు గ్రామానికి చెందిన శ్యామ్ కుమార్ ని తీసుకుని రాజమండ్రి రైల్వే స్టేషన్ కు ముఠా సభ్యులు చేరుకున్నారు. అక్కడనుండి వంగర శ్రీను విజయవాడకు చెందిన కిషోర్లను కలుసుకొని కైకలూరు వెంకటేశ్వరరావు ఫోన్ చేయగా వెంకటేశ్వరరావు మనోజ్ కలిసి వైట్ కలర్ బెంజ్ కార్లో వచ్చి ముఠా సభ్యులను తీసుకొని విజయనగరం చేరుకున్నారు. ముఠా సభ్యులైన వెంకటేష్ జ్యోతులకు ఫోన్ చేసి ఓ ప్రైవేటు రెస్టారెంట్లో దొంగతనం చేయుటకు ప్రణాళిక సిద్ధం చేశారు . ముఠా సభ్యులంతా కలిసి చీపురుపల్లిలోని వారణాసి సురేష్ ఇంట్లో డబ్బు బంగారు ఉన్నది మరోసారి నిర్ధారించుకొని కొరకు ఫోన్ చేసి నిర్ధారించుకున్నారు. దీనికి సంబంధించి సూర్యారావు దొంగతనం జరపవలసిన ఇంటిలో ఇద్దరి ముసలి వాళ్లు ఉంటారని, మొదటి గది నుండి 2వ గదిలోకి వెళ్లిన తరువాత బెడ్ రూమ్ కింద గ్రిల్స్ మెట్లు ఉందని మెట్ల ద్వారా కిందకి వెళితే అక్కడ అండర్ గ్రౌండ్ నందు సంచులతో డబ్బులు ఉంటుందని సూర్య రావు ద్వారా సమాచారం తెలుసుకున్నారు. అదే రోజు సాయంత్రం విజయనగరంలో చెందిన జ్యోతి వజ్రాల బాబు జగన్ కిషోర్ డ్రైవర్ మనోజులు ముందుగా చీపురుపల్లిలోని దోపిడీ జరపవలసిన ఇంటి చుట్టూ రెక్కీ జరిపారు. అనంతరం వీరు పథకం ప్రకారం రాత్రి ఒంటిగంట సమయంలో దోపిడి జరపవలసిన ఇంటి వద్దకు బ్రేజా కారులో చేరుకున్నారు. అక్కడనుండి కారులో వెంకటేశ్వర్లు డ్రైవర్ మనోజ్ లు వెళ్ళిపోగా నాజుల బాబు శ్యామ్ కిషోర్ శ్రీను ఇంటి వెనుక భాగం నుండి గోడ పైకెక్కి మొదటి ఫ్లోర్ లో ఉన్న ఉత్తర ద్వారం ద్వారా డోర్ ను బ్రేక్ చేసి కిషోర్ తనతో పాటు తెచ్చుకున్న రెండు ఇనుపరాడ్లను ఉపయోగించి దోపికి పాల్పడ్డారు. మొదటి ఫ్లోర్లో వారి సమాచారం మేరకు ఇటువంటి నగదు బంగారం లభించకపోవడంతో గ్రౌండ్ ఫ్లోర్ కి చేరుకున్నారు. అదే సమయంలో అలికిడి కావడంతో నిద్రిస్తున్న ఇద్దరు మహిళలు కేకలు వేయడంతో దున్నగులు వారు వెంట తెచ్చుకున్న ఇనుపరాట్లతో వారిపైన దాడి జరిపి విచక్షణారహితంగా గాయపరిచారు. ఈ ఘటనలో సుమారు 65 సంవత్సరాల వయసు పైబడ్డ వారణాసి కస్తూరి, వైస్ రాజు చిట్టి తల్లి అనే మహిళలు తీవ్రంగా గాయపడ్డారన్నారు. మహిళలు రక్తపు మడుగులో పడి ఉండగా ఇంటిలో గల బీరువాలు కబోర్డను పరిశీలించినప్పటికీ ఇటువంటి నగలు డబ్బు కనిపించకపోవడంతో మహిళలు ఒంటిపై గల నగలను దొంగిలించి మరో మారు వృద్ధ మహిళల పైన దాడి జరిపి అక్కడే ఉన్న కారం డబ్బాలను పోలీస్ జాగిలాలకు వాసన తెలియకుండా రక్తపు మడుగు గల పైన కారాన్ని జల్లి అక్కడ నుండి జారుకున్నారు. ఈ సంఘటనలో దోపిడీ దొంగలకు లభించిన కొద్దిపాటి బంగారం వెండి వస్తువులను తీసుకొని తరువాత తామంతా కలిసి వాటాలు పంచుకోవాలన్న ఉద్దేశంతో అక్కడనుండి పారిపోయారు. అనంతరం ఈనెల 28న విజయనగరంలోని గతంలో కలుసుకున్న ప్రాంతంలోనే మళ్లీ కలుసుకొని దోపిడీ చేసిన సొత్తును పంచుకోవాలని నిర్ణయించుకున్నారు.

దోపిడీ జరిగిన నాటినుండి జిల్లా ఎడిషన్ ఎస్పి సారాజ్యంలో బృందాలుగా వీడి చీపురుపల్లి సర్కిల్ పోలీసులు ఆధునిక సాంకేతిక సహకారంతో దోపిడీకి పాల్పడిన ముఠా సభ్యులు వివరాలను తెలుసుకున్నారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శంకర్రావు, చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు, గరివిడి ఎస్సై బి లోకేశ్వరరావు, బుధ రాయలసీ ఎస్ఐ జె లోకేష్ పోలీస్ సిబ్బంది త్వరితగతిన దొంగతనం కేసును చేదిస్తూ విజయనగరంలోని సమావేశమైన దోపిడి ముఠాలను పట్టుకున్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని డిఎస్పి అభినందించారు. ఈ మేరకు పోలీస్ సిబ్బంది పనితీరును ప్రశంసిస్తూ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తానని డిఎస్పి వివరించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి గరివిడి మెరకముదిదాం మండలాల ఎస్ఐలతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్' 16వ ఎడిషన్ ను ప్రకటించిన అమేజాన్ ఫ్యాషన్

విశాలాంధ్ర-విశాఖపట్నం : మే 30 నుండి జూన్ 4 వరకు తమ 16వ వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్ ను నిర్వహిస్తున్నామని అమేజాన్ ఫ్యాషన్ ఈ రోజు ప్రకటించింది. తమ అత్యంత విస్తారమైన బ్రాండ్ పోర్ట్ ఫోలియో 4 లక్షలు + స్టైల్స్‌తో, ఇప్పుడు 20+ బ్రాండ్స్ నుండి వ్యూహాత్మకమైన కొత్త చేరికలతో, కారట్ లేన్, జీఏపీ, వైల్డ్ క్రాఫ్ట్ మరియు ఇంకా ఎన్నో బ్రాండ్స్ సహా తమ కలక్షన్స్ , ప్రత్యే కమైన కొత్త ప్రీమియం వేదిక ద ప్రీమియం ఎడిట్‌తో పాటు రీబ్రాండ్ చేయబడిన జెన్ జెడ్ వేదిక సర్వ్ ను కూడా కలిగి ఉంది. ఈ ఎడిషన్ ప్రముఖ బ్రాండ్స్‌ను గొప్ప విలువకు అందిస్తోంది, అమేజాన్ వారి హాల్ మార్క్ సౌకర్యం, నమ్మకం మరియు డెలివరీ వేగంతో సాటిలేని ఎంపికను కస్టమర్లకు అందిస్తోంది. ప్రీమియం ఫ్యాషన్ పట్ల ఆసక్తి చూపించే వారు గెస్, అర్మాని ఎక్స్ ఛేంజ్, కాల్విన్ క్లీన్, లకోస్ట్, అలెగ్జాండర్ క్రిస్టీ, మైఖేల్ కోర్స్, మోకోబరా, టమ్మీ హిల్ ఫిగర్, లూయిా ఫిలిప్పీ, ఫాసిల్ మరియు ఇంకా ఎన్నో వాటి నుండి మరియు ట్రెండ్ పట్ల చైతన్యం కలిగిన వినియోగదారులు కొత్తగా విడుదలైన అమెరికన్ క్లాసిక్ బ్రాండ్ జీ ఏ పీను కనీసం 30 శాతం తగ్గింపుతో కొనుగోలు చేయ వచ్చు. సేల్ కరాట్ లేన్ ఉత్తమమైన జ్యువలరీని కూడా పరిచయం చేసింది, అమేజాన్ వారి ప్రసిద్ధి చెందిన సౌకర్యంతో నమ్మకమైన కళాపనితనంతో కస్టమర్లకు కేటాయిస్తోంది. "అమేజాన్ ఫ్యాషన్‌లో, మేము మీ కోసం విస్తృతమన బ్రాండ్స్, ట్రెండింగ్ స్టైల్స్ కలక్షన్, ఉత్తేజభరితమైన కొత్త విడుదలలు అన్నింటినీ అమేజాన్ వారి నమ్మకం, సౌకర్యంతో గొప్ప విలువకు తీసుకువచ్చాం అని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

డెట్టాల్ బ్రాండ్ అంబాసిడర్‌గా మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్ కూల్

విశాలాంధ్ర-విశాఖపట్నం : కెప్టెన్ కూల్' పేరుతో డెట్టాల్ సంస్థ నూతన టీవీ సినీ రూపొందించింది. క్రికెట్ దిగ్గజం మరియు భారతదేశపు ఒరిజినల్ కెప్టెన్ కూల్-మహేంద్ర సింగ్ ధోనీని తమ డెట్టాల్ సబ్బులు, బాడీవాష్ & హ్యాండ్ వాష్ శ్రేణి కోసం బ్రాండ్ అంబాసిడర్‌గా క్రిముల నుండి రక్షించే డెట్టాల్‌కి ఎంపిక చేసినట్టు చెప్పారు. మొదటిసారిగా చేస్తున్న ఈ సహకారం గొప్ప కూల్ దిగ్గజాన్ని మరియు నమ్మకమైన కూల్ బ్రాండ్‌ను ఒక చోటకు తెచ్చింది, వేసవిలో కూల్ గా-డెట్టాల్ ఐసీ కూల్‌గా ఉండటానికి పరిష్కారాన్ని వెల్లడించిందన్నారు. 3 రెట్లు లోతైన కూలింగ్‌తో, చర్మానికి ఇన్ఫెక్షన్ కలిగించే క్రిములపై 99.9% రక్షణ, డెట్టాల్ ఐసీ కూల్ ఉత్తమమైన వేసవి అవసరం. ఇది నిజమైన వినియోగదారుని అవసరాన్ని పరిష్కరిస్తుంది-చర్మానికి ఇన్ఫెక్షన్ కలిగించే క్రిములచ నుండి రక్షణ, ఇది వేడి, చెమట వలన కావచ్చు. వేసవి కాలం తీవ్రంగా ఉండే దేశంలో, చెమటలు పోసిన చర్మం అసౌకర్యానికి దారితీసే దేశంలో, డెట్టాల్ ఐసీ కూల్ మీ శరీరాన్ని చల్లగా ఉంచడానికి తక్షణమే చల్లగా ఉండే కూలింగ్ పునరుత్తేజం అందిస్తుంది, కాబట్టి మీ మనస్సు కూల్‌గా ఉంటుంది, మీరు అత్యంత ఒత్తిడితో కూడిన సమయాల్లో కూడా మీ సామర్థ్యం ప్రదర్శించగలరన్నారు. దశాబ్దాలుగా, డెట్టాల్ రక్షణ మరియు సంరక్షణకు చిహ్నంగా నిలిచింది, దేశంలో లక్షలాది కుటుంబాల నమ్మకాన్ని సంపాదించింది. ఈ శక్తివంతమైన సహకారం డెట్టాల్ నమ్మకమైన రక్షణతో ఎంఎస్ ధోనీ ప్రశాంతమైన సామర్థ్యాన్ని కలిపింది - రక్షణ, ఎదురులేని కూలింగ్ భావన అందచేయడం ద్వారా వేసవి అనుభవాన్ని మెరుగ్గా చేయడానికి వాగ్దానం చేసే పరిపూర్ణమైన జోడీ అని కాంపైన్ టీవీసీను రూపొందించిన మెక్ కాన్ సంస్థ ప్రతినిధి ప్రసూన్ జోషి, అన్నారు.

శామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో ప్రారంభం

విశాలాంధ్ర-విశాఖపట్నం : శామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో సీజన్ 4 దక్షిణ భారతదేశానికి విస్తరించింది. ఈ కార్యక్రమం యువత ఆధారిత ఆవిష్కరణలకు దోహదపడుతూ, సామాజిక ప్రభావాన్ని కలిగించే పరిష్కారాలను ప్రోత్సహిస్తోంది. హైదరాబాద్లోని ప్రగతిశీల విద్యాసంస్థలలో మరియు బెంగళూరులోని ప్రముఖ టెక్నాలజీ కేంద్రాలలో, విద్యార్థులు సానుభూతి, ప్రయోజనం మరియు డిజైన్ థింకింగ్ సూత్రాల ఆధారంగా స్థానిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను రూపొందించేందుకు ముందుకొస్తున్నారు. శామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025' అనేది సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సమాజంలోని అత్యంత ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి విద్యార్థులను ప్రేరేపించడానికి రూపొందించిన దేశవ్యాప్త పోటీ. ఇది మొదటి నాలుగు విజేత జట్లకు వారి ప్రాజెక్టుల ఇంక్యుబేషన్ కోసం మద్దతు ఇవ్వడానికి, శామ్సంగ్ నాయకులు, ఐఐటి ఢిల్లీ అధ్యాపకుల నుండి ప్రయోగాత్మక ప్రోటోటైపింగ్, పెట్టుబడిదారులతో కనెక్ట్ అవుతున్న అవకాశాలు, నిపుణుల మార్గదర్శకత్వంతో పాటు కోటి రూపాయలను అందిస్తుంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సాల్వ్ ఫర్ టుమారో రోడ్ షో సందర్భంగా, వందలాది మంది విద్యార్థులు డిజైన్ థింకింగ్ వర్క్షాప్లో పాల్గొని, ప్రస్తుత పరిస్థితులను ప్రశ్నిస్తూ, ప్రాథమిక జీవితంలో ఎదురయ్యే సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను కనుగొన్నారు. "ప్రపంచంలో లెక్కలేనన్ని సమస్యలు ఉన్నా, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకునే వారు కొద్దిమంది మాత్రమే" అని బోధకుడు చెప్పినప్పుడు, అది నా జీవితంలో మలుపు తిప్పిన క్షణంగా మారింది," అని ఆర్. దీపికా, బిజినెస్ అనలిటిక్స్ విద్యార్థిని అన్నారు. "ఆ మాటలు నన్ను సమస్య పరిష్కారకులలో ఒకరిగా మారేందుకు, మరియు సమాజంపై అర్థవంతమైన ప్రభావాన్ని చూపేందుకు ప్రేరేపించాయి." హెల్త్కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ విద్యార్థిని ముక్త కూడా ఈ కార్యక్రమం ద్వారా తన దృక్పథంలో గణనీయమైన మార్పును అనుభవించిందని తెలిపింది.

మారుమూల ప్రాంతాలకు తారురోడ్లు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయం

జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రాజేష్ వర్మ

విశాలాంధ్ర - గుర్ల: జిల్లాలో మారుమూల పల్లెలను కూడా తారు రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యార్థం అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాయమని విజయనగరం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాజేష్ వర్మ గురువారం పల్లిగండ్రేడు పంచాయితీ రాజుల పేటకు 55 లక్షల రూపాయలు ఉపాధి హామీ నిధులతో మంజూరైన బి టి రోడ్డు కు గురువారం కూటమి నాయకులు జిల్లా బిజెపి అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ, జంపన సూర్యనారాయణ రాజు,మజ్జి రామారావు,సర్పంచ్ పెనుమల శంకరయ్య మజ్జి ఆదినారాయణ రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు సమకూర్చడమే ప్రధాన లక్ష్యంగా ఈ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు.దశాబ్దాల తరబడి రోడ్డు కోసం ప్రయత్నాలు చేసి నప్పటికి, ఫలించ లేదన్నారు నేటికి బి టి రోడ్డు ఏర్పాటుకు కృషి చేసి ,రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే కళా వెంకటరావుకు,రాష్ట్ర బి సి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెన్నె సన్యాసి నాయుడుకు,జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుముల రాజు కిరణ్ కుమార్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రాజేష్ వర్మ మాట్లడుతూ గ్రామాల లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు.రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు.అభివృద్ధి కార్యక్రమాల లో గ్రామస్తులు అందరూ భాగస్వామ్యం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జూన్ 1 నుండి రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ

విశాలాంధ్ర - రామభద్రపురం: వచ్చేనెల జూన్ 1 నుంచి గ్రామాలలో రేషన్ దుకాణాల ద్వారా బియ్యము పంపిణీ చేయడం జరుగుతుందని తాసిల్దారు తాసిల్దార్ సులోచన రాణి అన్నారు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో మండలంలో ఉన్న డీలర్లు అందరితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏమైనా మాట్లాడారు. జూన్ ఒకటో తేదీ నుంచి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 వరకు నిత్యవసర దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డుదారులందరూ ఈ విషయాన్ని గమనిస్తారని తెలిపారు. అలాగే డీలర్లు కూడా అందుబాటులో ఉండి ప్రజలకు సక్రమంగా సరుకులు పంపిణీ చేయాలని కోరారు. ఈ సమావేశానికి డీలర్లు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అగ్నిప్రమాద బాధితులకు నిత్యవసర సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. సర్వం కోల్పోయిన బాధితులకు సంస్థ తరపున, 1 కిచెన్ సెట్, 2 దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రాజేష్, ఇండియన్ రెడ్ క్రాస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ చందక మన్మథరావు, వార్డు పెద్దలు బాధిత కుటుంబాలకు దుప్పట్లు, వంట సామాగ్రి వస్తువులను పంపిణీ చేశారు.

మహానాడులో ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర - వేపాడ: కడపలో మూడవ రోజు జరిగిన మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి కలిశారు. అలాగే అన్న ఎన్టీఆ మహానాడు కన్నుల పండుగగా జరిగిందని మహానాడు వేదికగా యువ నాయకుడు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చర్చించిన 6 అంశాలు ప్రశంసనీయమని, కార్యకర్త అధినేత శ్రీ శక్తి అంశాలు బాగున్నాయన్నారు.సామాజిక న్యాయం పేదల ప్రగతి అన్నదాతకు అండగా ఉంటామని చెప్పడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. పసుపు వర్ణంతో మహానాడు శోభాయమానంగా కనువిందు చేసిందని ఈ కార్యక్రమానికి హాజరవడం ఆనందంగా ఉందన్నారు.

ఈసారైనా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ నగదు జమ అయ్యేనా...

విశాలాంధ్ర - మెరకముడిదాం: మండలంలో ఇండియన్,హెచ్.పి గ్యాస్ కలెక్షన్లు చిన్న,మధ్యతరగతి కుటుంబాల్లో చాలా వరకు ఉన్నాయి. మొదట విడతలో ఉచితగ్యాస్ విడిపించేవారికి 48 గంటల్లో ఉచిత గ్యాస్ కలెక్షన్ డబ్బులు పడతాయని చెప్పారు. కానీ చాలా కుటుంబాల్లో ఉచిత గ్యాస్ డబ్బులు పడక నానా అవస్థలు పడుతున్నారు. లబ్ధిదారులకు గ్యాస్ కలెక్షన్ డబ్బులు పడకపోతే గ్యాస్ ఏజెన్సీలోగాని లేక పౌరుసరఫరాల శాఖ అధికార్లును గాని అడగమని, అధికారులు చెబుతున్నారు. కానీ కొంతమంది అధికారులు ఈ కేవైసీ అవ్వలేదని ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ కు లింకు అవ్వలేదని ఈ విధంగా లబ్ధిదారుల్ని మభ్యపెడుతున్నారు. ఎక్కడి వెళ్లి ఏమి చేసుకోవాలో తెలియక లబ్ధిదార్లు నానా అవస్థలు పడుతున్నారు. కావున ఎప్పటికైనా సంబంధిత అధికారులు సబ్సిడీ రాని వ్యక్తులను గుర్తించి రెండో విడతలోనైనా ఉచిత గ్యాస్ సబ్సిడీ డబ్బులు పడేవిధంగా తగు చర్యలు తీసుకుంటారని మండల ప్రజానీకం ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.